HICON SERIES

CLASS 3 TELUGU

# తెలుగు వెలుగు 3

LESSON 6






CLICK HERE TO ACTIVATE

LESSON
PART 1

# 6 శ్రమ విలువ

శివాపురం అనే గ్రామంలో వేణు అనే కుర్రవాడు ఉండేవాడు. అతడు చాలా బద్ధకస్తుడు. ప్రతి పనినీ సులువుగా అయిపోవాలని ఆశించేవాడు. కష్టమైన పనిని అసలు చేసేవాడు కాదు.



ఒక రోజు ఆ ఊరిలో ఉండే ఒక పండితుడు వేణుకి దారిలో ఎదురయ్యాడు. వేణులో మార్పుకోసం ప్రయత్నం చేయాలనుకొన్నాడు పండితుడు. ఆయన వేణుతో "నీవు చిన్న ప్రయత్నంతోనే ధనవంతుడివయ్యే మార్గం ఒకటి ఉంది. ఈ ఊరికి తూర్పు దిశలో పెద్ద రావిచెట్టు ఉంది. ఆ రావిచెట్టుకు కుడివైపు పది అడుగుల దూరంలో గొయ్యి తవ్వితే బంగారు నగలు దొరుకుతాయి. అక్కడికి వెళ్ళి గొయ్యి తవ్వు" అని చెప్పి పండితుడు వెళ్ళిపోయాడు.

అప్పుడు వేణు ఇలా ఆలోచించాడు – 'బంగారు నగలకోసం ఎంత లోతు తవ్వాలి ? ఒకవేళ తవ్వినా అందులో బంగారు ఆభరణాలు ఉంటాయో ? ఉండవో ? లేకపోతే నా శ్రమ అంతా వృధా అవుతుంది.' ఇలా అనుకొని, వేణు ఆభరణాలకోసం ప్రయత్నం చేయలేదు.

కొంతకాలానికి ఆ ఊర్లో కరువు వచ్చింది. తాగేందుకు చుక్క నీరు కూడా దొరకక పశువులు, మనుషులు ఇబ్బంది పడ్డారు. బావులు తవ్వినా, బోరింగులు వేసినా నీరు రాలేదు. ఈ సమయంలో వేణుకి హఠాత్తుగా పండితుడి మాటలు గుర్తుకొచ్చాయి. ఆయన చెప్పినట్లు బంగారు నగలు దొరికితే వాటిని తీసుకెళ్ళి, అమ్మి హాయిగా బ్రతకవచ్చునని అనుకున్నాడు. వెంటనే రావిచెట్టు దగ్గరకి పలుగూ పార తీసుకొని పోయి గొయ్యి తవ్వడం మొదలుపెట్టాడు. ఎంతసేపు తవ్వినా నగల జాడ కన్పించలేదు. అయినా వేణు నిరాశపడలేదు. ఈ కరువు నుంచి తప్పించుకోవాలంటే నగలే ఏకైక మార్గమనుకొని తవ్వుతూనే ఉన్నాడు. విశ్రాంతి లేకుండా మూడురోజులు అలా నేలను తవ్వాడు. నాలుగో రోజు ఉదయాన్నే వేణు కాళ్ళకి నీటి చెమ్మ తగిలింది. కొద్దిసేపటికి నీరు ఊరటం ప్రారంభమైంది. వేణు గబగబా గొయ్యిలోనుంచి పైకి వచ్చేశాడు. గొయ్యి నీళ్ళతో నిండిపోయింది.



ఈ వార్త తెలుసుకొన్న గ్రామ ప్రజలంతా వచ్చి వేణు శ్రమను అభినందించారు. కరువుకాలంలో నీటినితెచ్చి ఊరికి ఇంత మేలు చేసిన వేణుకి ఎన్నో బహుమానాలు అందజేశారు.



శ్రమపడితే అందరి ప్రశంసలతో పాటు విలువైన బహుమతులు కూడా వస్తాయని వేణు గ్రహించాడు. ఆరోజు నుంచి కష్టపడి పనిచేయడం ఆరంభించాడు. అందరికీ ఆదర్శప్రాయుడైనాడు. మరి పిల్లలూ! మీరు కూడా సోమరులుగా కాకుండా, బాగా కష్టపడి పనిచేసి జన్మభూమికి, మనదేశానికి మేలుచేస్తారు కదూ.... !

## అభ్యాసం

### I. అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| మార్గం | = | దారి | గొయ్యి | = | గుంత |
| ఆభరణాలు | = | నగలు | అభినందించు | = | మెచ్చుకొను |
| వృథా | = | దండగ | ప్రశంసలు | = | పొగడ్తలు |
| హఠాత్తుగా | = | వెంటనే | ఆరంభించు | = | మొదలుపెట్టు |
| జాడ | = | ఆచూకీ | జన్మభూమి | = | పుట్టిన ఊరు |
| ఏకైక | = | ఒకే ఒక్క | | | |

### II. పదజాలం

**(అ) ఈ క్రింది ఖాళీలను పూరించండి.**

1. వేణుకి దారిలో ఒక __________ ఎదురయ్యాడు.
2. __________ కు కుడివైపు పది అడుగుల దూరంలో గొయ్యి తవ్వితే బంగారు నగలు దొరుకుతాయి.
3. కొంతకాలానికి ఆ ఊర్లో __________ వచ్చింది.
4. వేణు చాలా __________ .
5. గ్రామప్రజలంతా వచ్చి వేణు __________ ను అభినందించారు.
6. ఆ రోజునుంచి __________ పనిచేయడం ఆరంభించాడు.

H3TR

(ఆ) ఈ క్రింది మాటలను సొంతవాక్యాల్లో ప్రయోగించండి.

1. సులువు : ________________
2. ఆభరణాలు : ________________
3. ప్రయత్నం : ________________
4. అభినందించు : ________________
5. బహుమానాలు : ________________
6. జాడ : ________________

(ఇ) ఈ క్రింది పదాలకు వ్యతిరేకపదాలు రాయండి.

1. బద్ధకం × ________
2. ________ × అప్రయత్నం
3. ఆశ × ________
4. ప్రారంభం × ________
5. ప్రశంస × ________

(ఈ) ఈ క్రింది మాటలకు వచనాలను రాయండి.

| ఏకవచనం | - | బహువచనం |
|---|---|---|
| 1. పండితుడు | - | ________ |
| 2. ________ | - | అడుగులు |
| 3. ఆభరణం | - | ________ |
| 4. ________ | - | బావులు |
| 5. నగ | - | ________ |
| 6. బహుమానం | - | ________ |

(ఉ) పాఠంలోని ఐదు అక్షరాలు ఉన్న మాటలను రాయండి.

ఉదా : బద్ధకస్తుడు

1. : ________________
2. : ________________
3. : ________________
4. : ________________
5. : ________________

(ఊ) ఈ క్రింది మాటల్లోని చివరి అక్షరం ఆధారంగా గళ్లలో మాటలను రాయండి.

| నిరాశ |
|---|
| శ |
| |
| |
| |
| |

(ఎ) ఈ క్రింది మాటల ఆధారంగా సరైన పదాన్ని గుర్తించి రాయండి.

ఉదా : ఆభరణాలు = న గ లు

1. బహుమతి =
2. ఆచూకీ =
3. మెచ్చుకోవడం =
4. బంగారం =

న

## III. ప్రశ్నావళి

(అ) ఈ క్రింది ప్రశ్నలకు రెండు లేక మూడు వాక్యాలలో జవాబులు రాయండి.

1. వేణు ఎక్కడ ఉంటున్నాడు ? అతడు ఎలాంటివాడు ?
2. పండితుడు వేణుతో ఏం మాట్లాడాడు ?
3. వేణు పండితుడి మాటలు విని ఏమని ఆలోచించాడు ?
4. గొయ్యి తవ్వాలని వేణు ఎందుకు అనుకున్నాడు ?
5. గ్రామ ప్రజలంతా వేణుని మెచ్చుకోవడానికి కారణం ఏమిటి ?
6. "శ్రమ విలువ" కథలోని నీతిని రాయండి.

**(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఆరు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. శివాపురం గ్రామంలో కరువు వచ్చినప్పుడు వేణు ఏం చేశాడు ? దానివల్ల కల్గిన ఫలితం వివరించండి.
2. శ్రమపడితే విజయం సాధిస్తారు అని తెలుసుకొన్నారు కదా ! మీ చుట్టుపక్కల ఉన్న ఒకరి విజయగాథను మీ సొంతమాటల్లో రాయండి.

## IV. వ్యాకరణం

**ఈ క్రింది మాటలను స్పష్టంగా పలకండి.**

| | | | | |
|---|---|---|---|---|
| మొక్క | సిగ్గు | పచ్చడి | బొజ్జ | పిట్ట |
| బిడ్డ | నత్త | గద్ద | కొమ్మ | పిల్ల |

పై పదాలలో ఒకే హల్లును రెండు సార్లు పలుకుతున్నాం. ఏ హల్లుకు ఆ హల్లు మాత్రమే ఒత్తుగా ఉంటే దానిని "**ద్విత్వాక్షరం**" అంటాం. దీనినే '**ద్విరుక్తాక్షరం**' అని కూడా అంటారు.

**(అ) ఈ పాఠంలోని ద్విత్వాక్షర పదాలను రాయండి.**

______________________ ______________________

______________________ ______________________

______________________ ______________________

______________________ ______________________

______________________ ______________________

## V. ప్రాజెక్టు పని

మీ గ్రామంలో/ పట్టణంలో నిరంతరం శ్రమ చేసే కొన్ని వృత్తుల వారి వివరాలు సేకరించి చార్టుపై పట్టిక రూపంలో ప్రదర్శించండి.